విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అండగా వుంటూ సమగ్ర అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, ఇడిమేపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని రామదాసు కండ్రిగ గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ,వివిధ పథకాల కింద వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అర్హత కల్గిన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్నీ నియోజక వర్గాల్లో వినూత్నంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. పేద ప్రజలకు ఆర్థిక చేయుత అందించేందుకు ఫిబ్రవరి, మార్చి నెలలో వైఎస్సార్ లా నేస్తం, వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కళ్యాణమస్తు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెల్పడం జరిగిందని మంత్రి తెలిపారు.ఉగాది పండుగను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రానున్న రోజుల్లో

నియోజక వర్గం లోని అన్నీ గ్రామాల సంపూర్ణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయం తో పనిచేయడం జరుగుతుందని మంత్రి తెలి పా రు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

40 రోజుల్లో ఇళ్లను సిద్ధం చేయాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - కావలి : "నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు" పథకంలో భాగంగా కావలి అర్బన్ నందు నిర్మిస్తున్న 1324 గృహాలను 40 రోజుల్లో సిద్ధం చేయాలని కావలి ఆర్డీవో వి.కె.శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి ఇళ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఆవిధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ సిబ్బంది తో వెంటనే సమావేశం నిర్వహించి, ఆ సచివాలయ పరిధిలోని అందరి లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇల్లు కట్టుకునేలా ఆయా సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, హౌసింగ్, మేప్మా, తదితర అధికారులు పాల్గొన్నారు.

22 మంది పిల్లలను సంరక్షించడం గొప్ప విషయం

విశాలాంధ్ర - కావలి : 22 మంది పిల్లలను సంరక్షించడం గొప్ప విషయమని పట్టణం లోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీధర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని తుఫాన్ నగర్ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ గౌరవ సభ్యులు ఎం అజిత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, పోస్ట్ ఆఫీస్ లో ప్రతి నెలా రో.1,000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను ఆయన అందజేశారు. డాక్టర్ పి. శ్రీధర్, డాక్టర్ కె.ఝాన్సీ దంపతుల కుమారుడు జనిత్ పదవ పుట్టినరోజు వేడుకను పేద పిల్లల మధ్య ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ మా అబ్బాయి జనిత్ పుట్టినరోజును పేద పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జనిత్ పుట్టినరోజు సందర్భంగా తండ్రి లేని మైష అనే చిన్నారిని సంరక్షించి, చదివించడం కోసం బాధ్యత తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే కానూర్ల రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ నిర్వహాలు డాక్టర్ కే ఆనంద్ కుమార్, డాక్టర్ టి. మాధవి లత లు కూడా ఇద్దరు ఆడపిల్లలను సంరక్షించి, చదివించడానికి బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, బ్యూటీషన్ కోర్స్ ట్రైనర్ భారతి, శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారాలకు నెల్లూరు రచయితలు ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భోపాల్ కేంద్రంగా నడుస్తున్న 58 యేళ్ల వయసు కల అఖిలభారత భాషా సాహిత్య సంస్థ ఫిబ్రవరి 17 వతేది వార్షిక జాతీయ సాహిత్య సదస్సు ప్రతియేటా నిర్వహిస్తారు. దేశ వ్యాపితంగా విశేష సాహిత్య కృషి చేసే రచయితలను వారి రచనల ప్రాతిపదికన జాతీయ పురస్కా రాలకు సంస్థ అధ్యక్షుడు డా వీరేంద్రసింగ్ ప్రధాన కార్యదర్శి కృతి చతుర్వేది ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ పాతిక గ్రంథాలు వివిధ ప్రక్రియల్లో వెలువరిం చినందుకు సరస్వతీ సమ్మాన్ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. మరో నెల్లూరు రచయిత డాక్టర్ టేకుమళ్ల వెంకట ప్పయ్య సుమారు ఏడు

పుస్తకాలు వెలువరించినందుకు గాను భారత్ భాషా భూషణ్ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. 2023 ఫిబ్రవరి 17వ తేది భోపాల్ లోని లయన్స్ క్లబ్ భవనంలో జరిగే వార్షిక సాహిత్య కార్యక్రమంలో మధ్య ప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య పునరావాస శాఖల మంత్రి విశ్వాస్ సారంగ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ అవార్డు లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశ వ్యాపితంగా 37 మంది రచయితలకు ఈ ఏడాది వివిధ అవార్డ్ లు బహుకరించనున్నారని ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు పెరుగు రామకృష్ణ తెలిపారు. అవార్డ్ లకుఎంపిక యిన రచయితలకు పలువురు అభినందనలు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజం అవసరం

విశాలాంధ్ర- ముత్తుకూరు: డ్రగ్స్ రహిత సమాజం ఎంతైనా అవసరమని కష్టపడిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు మత్స్య కళాశాల, జగన్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి లో మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు. కళాశాల నుండి పిల్లలు రాగానే వారిని పూర్తి స్థాయిలో చెక్ చేసి ఇంటిలోనికి రానివ్వల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ తీసుకుంటున్నా, ఎవరైనా అమ్ముతున్న సమాచారం తెలిస్తే కూడా సమీపంలోని పోలీసులకు తెలియజే యాలని కోరారు. మద్యం, డాగ్స్ వల్ల నేటి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి వారిని కూడా గుర్తించి వారికి అవగాహన కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మనోహర్ బాబు, స్టేషన్ సిబ్బంది, మహిళ సంరక్షకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - కావలి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టు బోయిన బ్రహ్మానందం, భారతీయ జనతా పార్టీ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బుధవారం కావలి పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నిరుద్యోగులు, యువత గురించి శాసన మండలిలో గళం ఎత్తే వ్యక్తికి అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా అదనపు భారం మోపుతూ ఇబ్బంది పెడుతున్నారని, అనేక యాప్ లు ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తామని పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా వ్యవపరిస్తున్నారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాలు, పోరాటాలు సాధిస్తూ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం సాగిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీగా అందరూ ఓటు వేసి ఆవకాశం కల్పిస్తే అదే విధంగా పోరాటం సాగిస్తామని ఆయన

అన్నారు. శాసనమండలిలో గళమెత్తి ఉపాధ్యాయ, అధ్యాపకుల పక్షాన హక్కుల పరిరక్షణలో సమస్యల పరిష్కారానికి, న్యాయమైన కోర్కెల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనా రాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచుపాకు కమల, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనూరు మాధవి రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ నాయుడు, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, హర్షవర్ధన్, బీజేకూరాకుల సవింద్రా, పొన్నతి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను విడిగా అందించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పరిశుభ్రమైన పరిసరాలతో స్వచ్ఛ నెల్లూరు సాధనకై నగర ప్రజలంతా సహకరిం చాలని, వ్యర్థాల సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తలను విడిగా అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత సూచిం చారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ అందజేసిన చెత్త బుట్టలలో తడి, పొడి చెత్తను విడిగా తీసి ఉంచాలని, రీసైక్లింగ్ విధానానికి ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ కోరారు. నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో ఆస్తి పన్నులతో పాటు యూజర్ చార్జీల వసూళ్లను బకాయిలు లేకుండా వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై పోరాటం తప్పదు

విశాలాంధ్ర- నెల్లూరు: ఆవాజ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు కోవూరు నియోజకవర్గం లో ఉన్న స్థానిక సమస్యలపరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని బుధవారం ఆవాజ్ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు, సర్దార్ అహ్మద్ సభ్యులు చాంద్ బాషా పట్టణ కార్యదర్శి, కరీముల్లా మండలం నాయకులు మాబాష, అఫ్రోజ్, కాలేషా నేతృత్వంలో ప్రతి పంచాయతీ లో పర్యటిస్తున్నారు.

ఆదాలకు ఆవుల వాసు అభినందనలు

విశాలాంధ్ర-నెల్లూరు: ఆదాలతోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని కోవూరు నియోజకవర్గం వైస్సార్ యువజన విభాగం సభ్యులు, తీర ప్రాంత మత్స్య కారనేత ఆవుల వాసు అన్నారు. బుధవారం నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరెడ్డినివాసం లో తన బృందం తో కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా ఆదాలకు అభినందనలు తెలిపారుట. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి గా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆయన కు బాధ్యత ల ను అప్పగించిన నేపథ్యంలో ఆదాలను కలిశామని అని వాసు అన్నారు.

విదేశీ విద్యా పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం: టిడిపి

విశాలాంధ్ర - వలేటివారిపాలెం : విదేశీ విద్యా పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని మండల టీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం విమర్శించారు. విదేశీ విద్యా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని నిరసిస్తూ బుధవారం వలేటివారిపాలెం మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ సుందరమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బద్ధిపూడి శిఖామణి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దార్ల సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, కామినేని అశోక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్ర, మండల తెలుగు యువత కార్యదర్శి లింగాబత్తిన బాబూరావు, సాదు చెన్నకేశవులు, కామినేని అనిల్, అత్యాల ఏసోబు, పాల్గొన్నారు.

ఆలయ పాలకమండళ్లలో నాయి బ్రాహ్మణులకు చోటు హర్షణీయం

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రంలో దేవాదా యశాఖ పరిధిలోని అన్ని ఆలయాల పాలక మండళ్లలో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కల్వకూరి శ్రీనివాసులు, సత్యం తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ డైరెక్టర్ కల్వకూరి ధనమ్మ ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కల్వకూరి శ్రీనివాసులు, సత్యం మాట్లాడుతూ సెలూన్ షాపులకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం వలన క్షౌర వృత్తి దారులకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. నాయి బ్రాహ్మ ణులకు ఏ ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యత వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నదని, అందులో భాగమే ఆలయ పాలకమండళ్లలో చోటు కల్పించడం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి నాయిబ్రాహ్మణులు ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి శీనయ్య, గుడ్లూరు మాల్యాద్రి, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

భూ పోరాట యోధుడు సురే గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు: భూపోరాట యోధుడు సురే గోపాల్‌రెడ్డి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. బుధవారం సురే గోపాల్‌రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ జలదంకి సురే గోపాల్ రెడ్డి చిన్నక్రాక గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించి వామపక్ష భావాలు వైపు ఆకర్షితులై 1964 పార్టీ చీలినప్పుడు సిపిఐయం వైపు వెళ్లి సిపిఐయంఎల్ వైపు వెళ్లి 1972 కేలాం హజరత్ రెడ్డి తో సీపీఐ లో చేరారన్నారు. 1960 చిన్నక్రాక గ్రామంలో భూస్వాములపై భూ పోరాటం సాగించి 1973 సంవత్సరంలో 400 ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారన్నారు. పోరాటంలో వట్టికాల వెంకయ్య కెలా హరజరత్ రెడ్డి పి విసుబ్బరావు ప్రధాన పాత్ర వహించారన్నారు. 1968 లో 1969 లో రహస్యంగా మద్రాస్‌లో జీవనం సాగించారు. పేదల పోరాటాల్లో అనేక సార్లు జైలుకు వెళ్లారు. చిన్నక్రాక గ్రామంలో యడ్ల మాల్యాద్రి సీపీఐ సర్పంచ్ ఏకగ్రీ వంగా గెలిపించారు. తాను పేదవాడు అయినా ఒక్క ఎకరా కూడా తీసుకోని వ్యక్తి అనారోగ్య కారణాల వల్ల చిన్న గ్రామంలో చనిపోయారన్నారు. ఆయన భూ పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు , సిపిఎం రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, యడ్ల మాల్యాద్రి వైద్యుల వెంకట స్వామి పాల్గొన్నారు.

అనిల్ కుమార్ యాదవ్‌తో పేర్నాటి సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరులోని విజయమహల్ గేట్ సెంటర్ దగ్గర వైఎస్ఆర్ భవన్‌లో మాజీ మంత్రి, నెల్లూరు నగర శాసన సభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌తో వైసీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. నెల్లూరు నగరంలో పట్టభద్రులను కలిసి పాంప్లెట్స్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలుపెడతామని, అందుకు సంబంధించి డివిజన్ వారీగా నాయకులకు ఇంచార్జులుగా నియమించాలని అనిల్ కుమార్ యాదవ్ ని కోరారు. పట్టభద్రులు ఎన్నికలకు సంబంధించి తమ ప్రతినిధులు మీ ఇన్చార్జిలతో కలిసి పాంప్లెంట్ ఇచ్చే కార్యక్రమం మొదలు పెడతారని తెలిపారు.

దర్గాను దర్శించుకున్న రిటైర్డు కోర్టు జడ్జి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: యాత్ర స్థలమైన ఏఎస్ పేటలో

వెలసిన హజరత్ సయ్యద్ కాజా రహమ తుల్లా నాయబ్ రసూల్ వారి దరాను హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ బి చంద్ర కుమార్ దర్శించు కున్నారు. బుధవారం ఆయన దర్గాకు వచ్చిన సంద ర్భం గా దర్గా పీఠాధిపతి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. దర్గా లోనే హజరత్ అమ్మాజీల సమాధుల వద్ద గోల దుప్పట్లు, గలేఫులు కప్పారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గతంలో ఆయన నెల్లూరు జిల్లా జడ్జిగా ఉన్నప్పుడు హజరత్ ఖా జరహమతుల్లా నాయబ్ రసూల్ స్వామి వారి దర్గాకు తరచూ వచ్చి వెళ్లే వాడినని తెలిపారు. ఆ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.దర్గా పీఠాధిపతి హఫీజ్ పాషా రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ ని సాదరంగా ఆహ్వానించారు. మీరు పెద్ద పేరు తెచ్చుకుంటారని ఆ రోజుల్లోనే నేను చెప్పాను మీకు గుర్తుందా? అని పీఠాధిపతి హఫీజ్ పాషా ని రిటైర్డ్ హైకోర్టు జడ్జి గుర్తు చేశారు. మీ దర్గా వందేళ్ల తర్వాత మీకే దక్కిందని హఫీజ్ పాషా ని అభినందించారు.ఈ కార్యక్రమంలో దర్గా అకౌంటెంట్ ఖాజా హుస్సేన్, దర్గా ఆఫీస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ పఠాన్ దర్గా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా వ్యవస్థలో సమస్యలకు పరిష్కారం

-ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరులో ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధులు తూర్పు రాయ లసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూచంద్రశేఖర్ రెడ్డి లాంటి వ్యక్తి తూర్పు రాయలసీమ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేస్తుండడం టీచర్ల అదృష్టమన్నారు.చంద్రశేఖర్ రెడ్డి లాంటి వారు ఎమ్మెల్సీ గా గెలుపొందితే ఉపాధ్యాయుల సమస్యలు జాప్యం లేకుండా పరిష్కారమ వుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి గెలుపుతో ఉపాధ్యాయులు సమస్యలు తొలగిపో తాయని వారు అభిప్రాయపడ్డారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తనకు తెలుసని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. మొదట ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, తక్కువ ధరకు ఇళ్ల స్థలాల మంజూరుకు దృష్టి సారిస్తానని తెలిపారు.

ముసునూరులో సమస్యలకు కొరత లేదు: టిడిపి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ముసునూరులో సమస్య లకు కొరత లేదని, తీవ్ర స్థాయిలో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. పట్టణంలోని 15వ వార్డు ముసునూ రులో బుధవారం సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై అంగళ్ళ వద్ద హల్చల్ చేస్తూ, చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ, టీ తాగుతూ, ఫ్రైడ్ రైస్ తయారు చేస్తూ వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. వార్డులోని బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. ముసునూరు అరుంధతివాడలో రోడ్లు, డ్రైన్లు, లైట్లు వంటి ప్రతి అభివృద్ధి పని తెలుగుదేశం హయాంలోనే జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ చేసింది ఏమీ లేదని, రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ రకరకాలుగా దోచుకోవటం సరిపోయిందన్నారు. కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని నినాదాలు చేశారు. తీవ్ర స్థాయిలో ఉన్న దోమల

సమస్యపై ప్రజలు సుబ్బానాయుడు దృష్టికి తీసుకురాగా వాటిని ఉద్దేశించి సుబ్బానాయుడు మాట్లాడుతూ ఒక్క దోమ కుడితే అరగంటసేపు జిల పోవడం లేదని, ఇక్కడి ప్రజలు ఎలా భరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు దోమల మందు చల్లి తక్షణ చర్యలు తీసుకోకపోతే త్వరలో ఇక్కడి ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని నిర్బంధిస్తామని హెచ్చరించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను, ముద్దులను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా గుద్దులు గుద్దుతున్నాడని గుర్తు చేశారు. 72 సంవత్సరాల వయసులో కూడా రాష్ట్ర భవిష్యత్తు కోసం పగలు రేయి అనక శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ జ్యోతి బాబురావు, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, షేక్ మస్తాన్, దావులూరి దేవకుమార్, పూడిపర్తి మురళి, ఇనగంటి అనిల్, పట్టణ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పల్లపు పద్మ, వల్లేపు నారాయణ, రావినూతల వెంకటేశ్వర్లు, చిట్టాబత్తిన మాల్యాద్రి, సింగమనేని హరిబాబు, కమతం శ్రీనివాసులు, మొదేగుంట శ్రీనివాసులు, స్వర్ణ మహేష్, గంగినేని సురేంద్ర, బుల్లోడు, మంద శేషయ్య, బోయిన మాల్యాద్రి, సాంబయ్య, బోయిన మాధవ, మంద శేషయ్య, డి మహేంద్ర, మంద మురళి, తోట వెంకటేశ్వర్లు, మద్దూరి రవి, నలమోతు శ్రీనివాసులు, అంబటి కిషోర్, హరీష్, రవి, పి వెంకటేశ్వర్లు, కొవూరు వెంకటనారాయణ, బి మాలి, డి వెంకట్రావు, సీనయ్య, కాలేషా, బాబు, మనోహర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

దళిత కులాల మధ్య చిచ్చు రేపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కావలి : దళిత అధికారులపై దళిత కులాల మధ్య చిచ్చు రేపుతున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకుల పై చర్యలు తీసుకోవాలని దళిత, ప్రజా సంఘాల నాయకుడు దాసరి బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కావలి నియోజకవర్గంలోని దగదర్తి తహసిల్దార్ నాగినేని శ్రీనివాసులు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల దగదర్తి మండలంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు స్థానికంగా ఎస్సీ, ఎస్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ స్థానిక ఎస్సై ఎస్.సుమన్ పై తప్పుడు ప్రచారాలు చేయడాన్ని దళిత, బహుజన, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు దాసరి బాలకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు, పైడి కాంతారావు, కందల రవి, జూపూడి వెంకటకృష్ణ, చిట్టేటి చంద్రయ్య, తదితరులు ఖండించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకుడు దాసరి బాలకృష్ణ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ అధికారులపైన తప్పుడు ప్రచారాలను చేస్తున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, ఆ సంఘం నాయకులు వెంటనే స్పష్టి చెప్పాలన్నారు. దళిత అధికారులపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కుల వ్యతిరేక శక్తులను ఏకం చేసి భయాందోళనలు సృష్టించాలని చూస్తున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకుల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్టి నజీర్, వేణు, వివిధ కుల నాయకులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

పలు ఉత్తరక్రియ కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం అన్నగారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాయిల శ్రీనివాసులు చిన్నాన్న కుమారుడు వాయిల తిరుపతి ఉత్తర క్రియల కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. బుధవారం వారి నివాసానికి వెళ్లిన మాలేపాటి తిరుపతి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు వాయిల పార్వతయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం పరామర్శించి వారికి నేనున్నానంటూ ధైర్యాన్ని చెప్పారు. అనంతరం దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పల చిన్న సుబ్బయ్య భార్య కప్పల చిన్నమ్మ ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పార్టీ ముఖ్య నాయకులు చంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీనుబాబు, సోమయ్యగారి రమణ, పులి సుధాకర్, పులి రమేష్, కాటంగారి వెంకటరమణ, వెనామి తిరుపతి, కనకయ్య, మోర్ల సురేష్ గౌడ్, మీసాల మల్లికార్జున, వినయ్,శ్రీకాంత్, యాకోబు, పోతురాజు, బాబు, కప్పల సుబ్బయ్య, చిన్న వెంకయ్య, మాల్యాద్రి, విజయకుమార్, నూనె యానాది, మర్లపాటి

చిన్నయ్య, మర్లపాటి వెంకట రమణయ్య, కప్పల వెంకటరమణయ్య, పెద వెంకయ్య, మదన్, తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ పై కేంద్ర హోంశాఖకి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లేఖ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యలపై నిరసనలకు సిద్ధమైన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ నెల 17న కలెక్టరేట్, 25న ఆర్ అండ్ బీ కార్యాలయం వద్ద నిరసన ధర్నాకి రంగం సిద్ధమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు . బుధవారం నెల్లూరులో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశం లో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూఫోన్ ట్యాపింగ్ పై దర్యాప్తు చేయాలని కేంద్రానికి ఫిర్యాదు చేస్తున్నాకేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాకి లేఖ రాస్తున్న ఆయన అపాయింట్మెంట్ దొరికాక నేరుగా కలిసి మాట్లాడుతానని తెలిపారు. ప్రజల పక్షాన ఇవాల పోరాటం చేస్తాకొమ్మంపూడి లిఫ్ట్ ఇరిగేషన్ సమస్య అలానే ఉందని, 10 కోట్ల నిధులు విడుదల చేశారు. సగం పనులు కూడా జరగలేదు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు చేయలేదు కనుకఈ నెల 17న ఉదయం11 గంటలకి జిల్లా కలెక్టరేట్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి నిరసన ధర్నా చేపడుతామన్నారు. 25వ

తేదీన ఆర్అండ్ బి కార్యాలయం వద్ద రోడ్ల కోసం ధర్నా చేస్తామని, ఈ లోపే నిధులు విడుదల చేస్తే మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి కి, అధికారులకి ధన్యవాదాలు తెలియజేస్తా మన్నారు. ఆ తర్వాత భవిష్యత్కార్యా చరణ ఆలోచిస్తామ న్నారు. తనకు అనేక బెదిరింపు కాల్స్ వస్తూనే ఉన్నాయని, చెప్పలేని భాషలో దుర్భాషలు ఆడుతున్నారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. అయితే అటువంటి బెదిరింపులకు కానీ ఈనాడు లొంగేది లేదని ఎన్ని బెదిరింపులు ఒత్తిళ్లు చేసిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పోరాడు తానని తెలిపారు.

రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా జిల్లాల వారీగా రహదారులు మంజూరు - రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) కింద మొత్తం 2,300 కిలోమీటర్ల పొడవుతో 300 గ్రామీణ రహదారులు మంజూరు చేయడం జరిగినదా ? అలా అయితే, జిల్లాల వారీగా వాటి వివరాలు పైన పేర్కొన్న వాటిలో కేవలం 95 గ్రామీణ రహదారులు , 1100 కి.మీ.ల నిడివి రహదారి మాత్రమే జూలై, 2022 నాటికి పూర్తయిందన్న విషయం వాస్తవమేనా? వాటి ఆలస్యానికి గల కారణాలు పేర్కొన్న మేరకు రోడ్లు ఎప్పటికి పూర్తవుతాయో తెలుపమని ప్రశ్నించారు.స్పందించిన కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన- త్రి కింద 3,285 కి.మీ లక్ష్యం కేటాయించారని, దీనికి 2,314.38 కి.మీల మేర 299 రోడ్డు పనులు మంజూరయ్యాయన్నారు. వీటిలో తూర్పుగోదావరి జిల్లాలో 1 రోడ్డు ఆ తర్వాత పడిపోయింది. 02-02-2023వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీఎంజీఎస్‌వై త్రి కింద జిల్లాల వారీగా మంజూరు చేసిన రోడ్ల వివరాలు..

అనంతపురం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-24, మంజూరు చేసిన రోడ్డు పొడవు 243.958 కిలోమీటర్లు.

చిత్తూరు : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-69 మంజూరు చేసిన రోడ్డు పొడవు 491.721 కిలోమీటర్లు.

వై.యస్.ఆర్ కడప : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-33 మంజూరు చేసిన రోడ్డు పొడవు 273.673 కిలోమీటర్లు.

ఈస్ట్ గోదావరి : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-19 మంజూరు చేసిన రోడ్డు పొడవు 120.205కిలోమీటర్లు.

గుంటూరు : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-20 మంజూరు చేసిన రోడ్డు పొడవు 128.628 కిలోమీటర్లు.

కృష్ణా : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-17 మంజూరు చేసిన రోడ్డు పొడవు 121.120 కిలోమీటర్లు.

కర్నూలు : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-19, మంజూరు చేసిన రోడ్డు పొడవు 182.423 కిలోమీటర్లు.

నెల్లూరు : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-13,మంజూరు చేసిన రోడ్డు పొడవు 112.971 కిలోమీటర్లు.

ప్రకాశం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-17, మంజూరు చేసిన రోడ్డు పొడవు 153.209 కిలోమీటర్లు.

శ్రీకాకుళం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-19, మంజూరు చేసిన రోడ్డు పొడవు 144.565 కిలోమీటర్లు.

విశాఖపట్నం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-16 మంజూరు చేసిన రోడ్డు పొడవు 116.145 కిలోమీటర్లు.

విజయనగరం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-20 మంజూరు చేసిన రోడ్డు పొడవు 141.694 కిలోమీటర్లు.

వెస్ట్ గోదావరి : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-12 మంజూరు చేసిన రోడ్డు పొడవు 78.268 కిలోమీటర్లు.

మొత్తం : మంజూరు చేసిన రోడ్ల సంఖ్య-298 మంజూరు చేసిన రోడ్డు పొడవు 2,308.580 కిలోమీటర్లు.

రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం,జూలై, 2022 వరకు 119 రోడ్లు , 1,155.855 కి.మీల మేర పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా చాలా ప్రాజెక్టులు కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల కారణంగా, భారీ వర్షాలు వరదలు, పంట సీజన్‌లో రోడ్లపై రైతులు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కొనసాగడం వంటి అనేక కారణాల వలన ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 02-02-2023 నాటికి, 192 రోడ్లు, 1,490 కి.మీ పూర్తయ్యాయని తెలిపారు.

భయం వద్దు.. అండగా ఉంటాను: ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గం ఇన్చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదాల నివాసంలో బుధవారం జరిగిన రూరల్ నియోజకవర్గ ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్ లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులకు అండగా ఉండి అభివృద్ధికి కృషి చేస్తామని హామీని ఇచ్చారు. ఇంత మంది ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపేందుకు వచ్చినందుకు గాను సంతోషాన్ని ప్రకటించారు. రూరల్ నియోజకవర్గం తనకు కొత్త కాదని, ఐదేళ్ల పాటు అక్కడ ముఖ్యమైన అభివృద్ధి పనులన్నీ చేశానని గుర్తు చేశారు. రూరల్ నియోజక వర్గంలో జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డిల మద్దతు కూడా మనకు ఉందని పేర్కొన్నారు. ఎంపీ నిధులతో పాటు జడ్పీ నిధులను కూడా తెచ్చి రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా మని స్పష్టం చేశారు. త్వరలో రూరల్ నియోజకవర్గంలో పర్యటించి, సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రూరల్ నియోజకవర్గ ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, అల్లాబక్షు, నరసింహారావు, యేసు నాయుడు పాల్గొన్నారు.

ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి అస్వస్థత

చెన్నై అపోలోకి తరలింపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హుటాహుటిన నెల్లూరులోని అపోలో హాస్పిటల్ కు తరలించారు. గుండెకు సంబంధించి వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. మరికొన్ని వైద్య పరీక్షలు నిమిత్తం చెన్నైకు తరలించాలని డాక్టర్లు సూచించినట్లు సమాచారం. గతంలో కూడా శేఖర్ రెడ్డికి ఇదే విధంగా అస్వస్థతకు గురవడాంతో చెన్నై అపోలో హాస్పిటల్లో రెండు నెలలు ట్రీట్మెంట్ తీసుకొని కొంతకాలం విశ్రాంతి తీసుకున్న తర్వాత ఆయన ఇటీవల తిరిగి మళ్లీ రాజకీయా లలో చురుగ్గా పాల్గొంటున్నారు. అయితే ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు మధ్య కొంత విభేదాలు రావడం అదేవిధంగా కుటుంబ సభ్యులకు కూడా కొంత అభిప్రాయ భేదాలుతో చంద్రశేఖర్ రెడ్డికి ఒత్తిడి వల్ల అస్వస్థతకు గురైవుంటారని ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా లేదని వైద్యులు తెలిపారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని నగర శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల భాగ స్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులకు లే అవుట్ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగాది నాటికి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని ఎమ్మెల్యే, కమిషనర్ సూచించారు. అవసరమైన మేరకు అదనంగా కార్మికులను నియమించి పనులను వేగవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షఫియా, కో ఆప్షన్ సభ్యులు జమీర్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ వార్డు ఎమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పెంచలకోన దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో నూతనంగా బాధ్యత లు చేపట్టిన అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.జ నార్ధన రెడ్డి పెంచలకోన క్షేత్రంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం మొద టి సారి నెల్లూరు కలెక్టర్ కె.వి.న్ చక్రధర్ బాబుని ఆలయ ప్రధాన అర్చకులు, వేద పారాయణదారులు సీతారా మయ్య స్వామితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.

మాదక ద్రవ్యానికి దూరంగా ఉండాలి

ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర- నెల్లూరు: మాదకద్రవ్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండి, ఆరోగ్యం పరిరక్షణను కాపాడు కోవాలని నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కోవూరు మండలం గంగవరం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం, అవగాహన సదస్సులో అయన మాట్లాడుతూ మాదక ద్రవ్యం వాడకం కొన్ని ప్రాంతాల్లో అధికంగా ఉందని, దీంతో యువత భవిష్యత్తు పై పడకుండ, దీని పట్ల అవగాహన ఉండాలని అన్నారు, విజయనగరం, ఒరిస్సా, సరి హద్దుల్లో గంజాయి రవాణా ఎక్కువ జరుగుతోందని, దీన్ని అరికట్టే చర్య లో పోలీస్ పనిచేస్తోందన్నారు. డ్రగ్స్ వినియోగదారులపై పోలీస్ శాఖ చర్యలు తీసుకొంటుందని అన్నారు. ఎవరికయినా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలపాన్నారు. కోవూరు, %జ×% రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ ఒక మానసిక వ్యసనం లాంటిది అని, దీని వల్ల కేవలం కృత్రిమ ఆనందం పొందుతారే తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ యూరోపిఎన్ దేశాలు, అమెరికాతో సహా, డ్రగ్స్ మాఫియా చేతులతో బందీలుగా మారాయి అని, డ్రగ్స్ వినియెగించే వ్యక్తులకు అనేక దేశాలలో మరణశిక్షవంటి కఠిన శిక్షలు అమలు లో ఉందన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమం లో ఎస్ఐ వెంకటేశ్వర్లు రావు, కళాశాల కోశాధికారి విజయశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్, సందీప్ కుమార్ వివిధ శాఖ విభాగాధి పతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి, మురళి కృష్ణ, ట్రిపుల్ ఇ విభాగా ధిపతి, టీ, రవికుమార్, పి, ఎం. కిషోర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను విడిగా అందించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పరిశుభ్రమైన పరిసరాలతో స్వచ్ఛ నెల్లూరు సాధనకై నగర ప్రజలంతా సహకరించాలని, వ్యర్థాల సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తలను విడిగా అందించాలని నగర పాలక సంస్థ కమిష నర్ హరిత సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ అందజేసిన చెత్త బుట్టలలో తడి, పొడి చెత్తను విడిగా తీసి ఉంచాలని, రీ సైక్లింగ్ విధానానికి ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ కోరారు. నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో ఆస్తి పన్నులతో పాటు యూజర్ చార్జీల వసూళ్లను బకాయిలు లేకుండా వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

11న స్టార్ ఆఫ్ నెల్లూరు అవార్డులు ప్రదానం

విశాలాంధ్ర- నెల్లూరు: స్టార్ ఆఫ్ నెల్లూరు అవార్డులను అందజేస్తున్నామని కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేత సుబ్బారావు అన్నారు. బుధవారం స్థానిక్ర స్వతంత్ర పార్కు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఫిబ్రవరి 11వ తేదీ శనివారం వర్ధ మాన సమాజం ఆడిటోరియంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పాటలు శాస్త్రీయ నృత్యం పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహు మతులు అందజేస్తు న్నామన్నారు. బాలాజీ ఆర్కెస్ట్రా వారిచే సంగీత విభావరి కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్, గౌతమబుద్ధ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అరవరాయప్ప రఘు పాల్గొన్నారు.

జనసేనలో భారీ చేరికలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళలు పార్టీలో చేరేందుకు తరలి రావడంతో జిల్లా కార్యాలయం కిక్కిరిసింది. గడపగడపకు జనం కోసం జనసేన ఆదరణ చూసి పార్టీలో చేరేందుకు వందలాది మంది మహిళలు తరలి వచ్చారు. నెల్లూరు నగరం భగత్ సింగ్ కాలనీ 54 వ డివిజన్ నుంచి వందలాది మంది మహిళలు జనసేన జిల్లా అధ్యక్షులు, నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జి చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి అధ్యక్షతన షేక్ హసీన ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. చేరిన వారిలో ఎక్కువగా ముస్లిం మైనారిటీ మహిళలు ఉన్నారు. మహిళలు పెద్దఎత్తున రావడంతో జిల్లా కార్యాలయానికి కిక్కిరిసి లాడి పోయింది.నెల్లూరు నగరంలో చెన్నారెడ్డి మనుక్రాంత్ చేపట్టుతున్న గడపగడపకు జనం కోసం జనసేన కార్యక్రమం ఆదరణ చూసి భారి సంఖ్యలో మహిళలు జనసేనలో చేరేందుకు ముందుకు వచ్చి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మనుక్రాంత్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ కాలనీ నుంచి భారీ ఎత్తున మహిళలు జనసేన పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదర, సోదరీమనులకు జగన్ అన్యాయం చేశారన్నారు. షాదీ ముబారక్, అందించలేక పోయారని మండి పడ్డారు. మైనారిటీలకు విదేశీ విద్యను దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీతోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని నమ్మి పార్టీలో చేరుతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుజయ్ బాబు. అధికార ప్రతి నిధులు, కారంపూటి కృషారెడ్డి, నయీమ్ , కలువాయి సుధీర్, మహిళా నాయకులు రాలు షేక్ ఆలియా పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: రాష్ట్రంలో 2024లో జరిగే శాసనసభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులుగా పోటీపడి పనిచేయాల్సిన అవసరం వుందని, జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రధాన అజెండా అని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం బోగోలులో అన్నారు. గతంలో వైసీపీకి తక్కువ స్థానాలు ఉన్నప్పుడే వీరోచితంగా పోరాడి విజయాన్ని చేజిక్కించుకున్నామని, నేడు గల్లీ నుండి ఢిల్లీ వరకు వైసీపీ శ్రేణులు విస్తరించాయని కష్టపడి పనిచేస్తే 175 స్థానాలు నల్లేరుమీద నడకే అన్నారు. బోగోలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు, గృహసారధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి పాటు పడుతుంటే ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు తమ పార్టీ అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థను రద్దుచేస్తానంటున్నాడని పథకాలు రద్దుచేసే ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని ప్రశ్నించాడు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న గృహ సారథులు మిగిలిన వారిని సమన్వయ పరుచుకొని ప్రతి బూత్ లో వైసీపీకి డెబ్బైశాతం ఓట్లు తగ్గకుండా వచ్చేలా చూడాలన్నారు. కరోనా బారిన పడి ఆస్తులు కోల్పోయిన ఎస్ వి పాళానికి చెందిన కృష్ణ ప్రసాద్ కు 40 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సనిబోయిన ప్రసాద్ జడ్పిటిసి కీర్తన, ఎంపీపీ మేకల సుజాత, సర్పంచ్ పందిపాటి అనిత, మండల ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ, సీనియర్ నాయకులు తూపిలి పెంచలయ్య, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య, యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, మాల్యాద్రి, మాచర్ల, సురేంద్ర పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రంను ముద్రించాలి

విశాలాంధ్ర -బిట్రగుంట: కరెన్సీనోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని, ఆ విధంగా పార్లమెంటులో బిల్లుపెట్టాలని, విశాఖపట్నం అంబేద్కర్ భవనం నుండి ఢిల్లీకి బయలుదేరిన ప్రజా పోరు యాత్రరథ సారథి జేరిపోతుల పరుశురాం బుధవారం బోగోలులో డిమాండ్ చేశారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు సాగిస్తున్న రథయాత్ర బుధవారం బోగోలుకి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు 1923 లోనే అంబేద్కర్ బీజం వేశాడని, ఆ మేరకు ఒకపుస్తకాన్ని రచించి 1926 లో ఏర్పడిన సైమన్ కమిషన్ కి అందించాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు కొర్ర చంద్రశేఖర్, పిడుగు ఆశీర్వాదం, షాపురం ఏలేందర్, జై భీమ్ సేవాదళ్ అధ్యక్షుడు రవిచంద్ర, కృష్ణారావు, కుందుర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకటగిరి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో తూర్పు రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డికి.. పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహాయ, సహకారాలు అందించాలని చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

వ్యాపార ఖర్చు తగ్గింపుపై ఏదైనా అధ్యయనం చేశారా?

పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశంలో వ్యాపార నిర్వహణ ఖర్చును తగ్గించే విషయంలో ఏదైనా అధ్యయనం జరిగిందా? అని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్లమెంటుకు ముందుగా ప్రశ్నను పంపారు. కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ఉప మంత్రి సోంప్రకాష్ దీనికి రాతపూర్వకంగా బుధవారం సమాధానమిస్తూ ఈ విషయమై వాణిజ్య ప్రోత్సాహక శాఖ లోని సభ్యులతో ఒక అధ్యయనాన్ని నిర్వహించామని తెలిపారు. వివిధ రంగాల్లోని వాణిజ్య సంఘాలతో కూడా సంప్రదింపులు జరిగాయని పేర్కొన్నారు. వ్యాపారంలో ఖర్చు ప్రభావాలు, ప్రభుత్వ నిబంధనలు, విధివిధానాలపై కూడా ఇందులో చర్చ జరిగిందని తెలిపారు.

టిడిపి నియోజకవర్గ అనుబంధ సంఘాల సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి పట్టణంలోని ఎస్ఆర్ఎల్ కళ్యాణ్ మండపంలో వెంకటగిరి నియోజ కవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు సమావేశంలో రాపూరు మండల నాయకులు స్థానికు లైన టిడిపి తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షులు, రాపూరు పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్, మండల నాయకులు పాల్గొన్న సమావేశంలో షేక్ ముక్తార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు గురించి, పార్టీ గురించి తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు, రాపూర్ పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజామొహిద్దిన్, అహమ్మద్, బత్తుల సాయి, సిరిపురం రాజా, మ హేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారుల అసంతృప్తి

విశాలాంధ్ర- బిట్రగుంట: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై కేంద్ర పరిశీలన బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును అధ్యయనం చేసేందుకు జాతీయ మూల్యంకనా బృందం బుధవారం బోగోలు మండలంలోని జక్కపల్లి గూడూరు, సుందరగిరివారి కండ్రిక గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా మూల్యాంకనా కమిటీ ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్ అన్నిశాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహించారు. గ్రామాలలో కేంద్రప్రభుత్వ పథకాలైన ఉపాధి హామీ, రైతుభరోసా, జలజీవన్ మిషన్, జాతీయ భద్రతా పెన్షన్లు, అంగన్‌వాడి, మాతృ వందన పథకం, స్వయం సహాయక సంఘాలకు ఎన్.ఆర్.ఎల్.ఎమ్ ద్వారా జీవనోపాధుల కల్పనకు నిధులు, ఆరోగ్య శాఖ ద్వారా నూరు శాతం టీకాల పంపిణీ, పంచాయతీ నిధుల నిర్వహణ, పండ్ల తోటల పెంపకం, పశు సంవర్ధకం, వంటి శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఇంటింటికి తిరిగి పథకాల అమలు తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల పొంతన లేని సమాధానాలు అరకొర ఏర్పాట్లుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కిరణ్, డ్వామా అదనపు పథక సంచాలకులు నిర్మలాదేవి, ఎంపీడీవో గోవిందరావు, కావలి క్లస్టర్ ఏపీడి మృధుల, మండల విద్యాశాఖ అధికారి జయంత్ బాబు, విస్తరణాధికారి శ్రీదేవి, అన్ని మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చినపవనిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

విశాలాంధ్ర- లింగసముద్రం: మండలంలోని చినపవని గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాల్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. వైసిపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు, చార్జీలు, పన్నులు విపరీతంగా పెంచేశారని, ప్రజలకు ఉపాధి కరువైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ఎంతో పాటు పడ్డారని వివరించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఎవరికీ మేలు జరగడంలేదని, అన్యాయాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రజలంతా ఈసారి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని నేతలు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిరోజు అప్పులు తెచ్చి చేతగాని పరిపాలన కొన సాగి స్తున్నాడని విమర్శించారు. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లగలరని, ఈసారి ప్రజలంతా టిడిపికి మద్దతు పలకాలని నేతలు కోరారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోతుకూరి పర్వతాలు, పార్టీ నాయ కులు సోంపల్లి మనోహర్, మాజీ ఎంపీటీసీ ఉమ్మనేని నరసింహా రావు, మాజీ సర్పంచ్ ముళ్ళపాటి చౌదరి, స్థానిక నాయకులు మాధవ రపు బ్రహ్మయ్య, పారా బుచ్చయ్య, పిడతల నర సింహా రావు, పూరి మిట్ల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, మాధవరపు మహేష్, ముళ్ళపాటి మహేష్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మద్దెల రామారావు, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నీలం బ్రహ్మారెడ్డి, షేక్ రఫీ ఇతర నాయకులు పా ల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ప్రభుత్వం నుండి దివ్యాంగులకు ట్రై సైకిల్ లను మంజూరు చేయించారు. అంక భూపాలపురం గ్రామానికి చెందిన మంగి రమేష్, వలేటివారి పాలెం గ్రామానికి చెందిన చదలవాడ లాజర్, అమ్మపాలెం గ్రామానికి చెందిన కూచిపూడి బుజ్జమ్మ లకు మూడు చక్రాల సైకిళ్లను జడ్పిటీసీ ఇంటూరి భారతి, యంపీపీ పొనుగోటి మౌనిక ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్లు తీసుకున్న దివ్యాంగులు ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి కి, జెడ్పిటీసీ ఇంటూరి భారతికి, ఎంపీపీ పొనుగోటి మౌనిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జ్ యంపిడిఓ యు. శేషుబాబు, అమ్మపాలెం సర్పంచ్ చెన్నె బోయిన ఓబులుకొండయ్య వైసీపీ నాయకు లు పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రజలకు క్షయ వ్యాధి గురించి క్షేత్ర స్థాయిలో ఆశ కార్యకర్తలు అవగాహన కల్పిం చాలని ఆత్మకూరు ప్రోగ్రామ్ అధికారి వెంకటప్రసాద్ తెలిపారు. ప్రతి నెల మొదటి మంగళవారం ఆశా కార్య కర్తల సమావేశం ను నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు ప్రోగ్రాం అధికారి వెంకట ప్రసాద్, ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సమావేశం లో ఆశా కార్యకర్తలకు 12 వారల లోపల గర్భిణీ లను గుర్తించాలని తెలిపారు. స్పర్శ కార్య క్రమం, లెప్రసి గురించి అవగానా కార్యక్రమం లను జరిపి ఎవరికైన స్పర్శ లేని మచ్చలు ఉంటె గుర్తించి ఆరోగ్య కేంద్రాని కి పంపాలని తెలిపారు. సకాలంలో వ్యాధినిరోధక టీకాలు అందించాలని సూచించారు. క్షయ వ్యాధి గురించి గ్రామ లలో అవగాహనా పరచి 2 వారలకు మించి దగ్గు ఉంటె వారి గల్ల పరీక్ష కోసం పంపించాలన్నారు. ఈ సమావేశం లో పి.రాంతుని సబేగం, జ్యోతి రాణి, షంషు ద్దీన్, షఫీ, జ్యోతి, సలోమి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు లాభదాయకం

విశాలాంధ్ర-ముత్తుకూరు: చిరుధాన్యాల సాగు వల్ల రైతుకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు తెలిపారు. వల్లూరు గ్రామంలో చిరుధాన్యాల సాగు, నానో యూరియా వాడకం, డ్రోన్ తో పిచికారి చేయడం అంశాలపై ఏఆర్ఎస్ శాస్త్రవేత్త వినీత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శివజ్యోతి, ఏడిఏ నరసోజి, ఏవో రాధ, ఏడిఏ రాజ్ కుమార్ మండల వ్యవసాయ అధికారిని జోత్స్నారాణి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు మాట్లా డుతూ చిరుధాన్యాల సాగు చేయడం వల్ల ఖర్చు తగ్గుతుందని, ఆదాయం పెరిగేతుందని అందువల్ల రైతుకు లాభసాటిగా ఉంటుందన్నారు. పురుగుమందులను డ్రోన్లతో పిచికారి చేయడం వల్ల పొలం అంతట పత్తి చెట్టుకు పడుతుందని అందువల్ల పూర్తి స్థాయిలో పిచికారి జరగడం వల్ల కీటకాలు తక్కువగా ఆశించే అవకాశం ఉందన్నారు. ఇఫ్కో స్టేట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఇసుక ఉత్పత్తులను రైతులు ఉపయోగించడం మంచిదన్నారు. అలాగే నానో యూరియా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడి అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి జిల్లా కమిటీ మెంబర్ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, మండల కమిటీ చైర్మన్ చెంగా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వేపినాపి అరోగ్య కేంద్రంలో అశా డే

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండ లం లోని వేపినాపి ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సమావేశం నిర్వహించామని వైద్య అధికారి డాక్టర్ సూర్య ధర్మేంద్ర తెలిపారు. ఈ సంద´ర్భంగా ఆయన తెలుపుతూ మండలంలోని ఆరోగ్య సిబ్బంది అందరు హాజరయ్యారని డిఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, ఆకస్మి కంగా తనిఖీ చేశారని సమావేశంలో పాల్గొని జరిగే కార్యక్రమాన్ని విశ్లేషణంగా పరిశీలించి ఆరోగ్య సమస్యలకు సంబంధించి తగు సూచనలు సలహాలు వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా వివరంగా చెప్పారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి ఇవ్వాలని మందులు ,వారికి చేయవలసిన చెకప్‌లు ,వారికి వేయవలసిన టిటి ఇంజక్షన్, గురించి బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు పురిటి బిడ్డల కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పురిటి బిడ్డలకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్ గురించి వివరంగా వివరించారని బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా ప్రతిరోజు ప్రతి ఒక్కరు విధులకు హాజరవుతూ హాజరు వేయడం, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ తప్పని సరిగా ప్రతి ఒక్కరు డ్యూటీకి టైంలో వచ్చి గవర్నమెంట్ వారు నిర్దేశించిన అన్ని పాటిస్తూ డ్యూటీ చేయడం, మండలం లోని అన్ని స్కూల్స్ అన్నీ కాలేజీలు సంబంధించిన విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం రక్త శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ టాబ్లెట్లు ఇవ్వడం, ఎక్కడ కూడా జ్వరాలు ప్రబలకుండా తగు సూచనలు సలహాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారని దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి సుదీర్ఘంగా వివరంగా విశ్లేషణ చేసి వారికి కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారని డాక్టర్ సూర్య ధర్మేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపినాపి ఆరోగ్య సిబ్బంది డాక్టరు, సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, సిహెచ్ఓ, స్టాఫ్ నర్సులు, సీనియర్ అసిస్టెంట్, ఎఫ్ఎన్ఓ, అటెండర్, అందరు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్

విశాలాంధ్ర-రాపూరు: తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షు లు, వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని రాపూరు మండలం గోనుపల్లి గ్రామ స్థానికులు వైసీపీ ప్రారంభం నుండి పార్టీ నాయకుడుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ చైర్మన్, రాపూరు మండల వ్యవసా య సలహా మండలి చైర్మన్ నెల్లూ రు రవీంద్రారెడ్డి మంగళ వారం గోనుపల్లి గ్రామం నుండి వైసీపీ అభిమా నులతో ఉత్సాహంగా బయలు దేరి వెంకటగిరి లోని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పూల మాలలతో పుష్ప గుచ్చాలు అందించారు. అనంతరం నేదురుమల్లి, నెల్లూరు రవీంద్రారెడ్డి తో కలిసి గ్రామ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ వైసిపిని గ్రామలనుంచే ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి అందించిన నవరత్నాలు, ఇచ్చిన, ఇవ్వబోయే పథకాల ఫలాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని తెలిపారు. మండలంలో పార్టీ గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వానికి పేరు తెచ్చేలా పనిచేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అనంత సాగరంలో గృహ సారధుల అవగాహన సదస్సు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు విధులు నిర్వహిం చాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన అనంతసాగరంలోని నేషనల్ ఫంక్షన్ హాల్ లో వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులతో కలసి సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియమితులైన గృహ సారధులు ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు మరింత పారదర్శకంగా అందేలా దోహదపడాలన్నారు. పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని, ముఖ్యమంత్రి పాలనను ప్రజలకు మరింత వివరించేలా గృహ సారధులు పనిచేయాలన్నారు. మండలంలో పూర్తిస్థాయిలో గృహసారధుల నియామకాలను చేపట్టిన పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతసాగరం మండలం వైసీపీకి, ముఖ్యంగా తమ కుటుంబానికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని వారి కోసం నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఎంతగానో పెరిగిందని అన్నారు.మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతు న్నాయని, వారంతా ఆయనను మరో మారు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలు తమ దృష్టికి అత్యంత వేగంగా వస్తున్నాయని, అందువల్ల తాము కూడా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, వాలంటీ ర్లను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. వాలంటీర్ల వ్యవస్థతో సమానంగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన గృహసార ధులు ప్రతి ఇంటికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించడంతో పాటు పార్టీ పటిష్టతకు సమిష్టి కృషి చేయాలని కోరారు.ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయన స్ఫూర్తిగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం, తమ సోదరుడు మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరు ఎంజీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరంకు తమ కుటుంబం ద్వారా రూ.10 కోట్లు నిధులు కేటాయించామని, మన నియోజకవర్గంలో వివిధ దేశాల్లో విధులు నిర్వహిస్తున్న వారందరిని ఈ ఫోరం ద్వారా భాగస్వాములను చేసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు.ఇప్పటికే ఏడీఎఫ్ ద్వారా ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం ప్రారంభించామని, ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆత్మకూరు నియోజకవర్గంలో అవస రమైన అభివృద్ధి పనులను నిర్వహిస్తా మన్నారు. నియోజకవర్గ పరిశీ లకులు సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ గృహసారథులు ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరించాలని, ముఖ్యమంత్రి జగనన్న అంద చేస్తున్న సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఇంటికి వెళ్లి వారికి జగనన్న అందచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా గృహ సారధుల బాధ్యతలు, విధులను గురించి వివరించి, వారికి పార్టీ ద్వారా అందచేసే కిట్ గురించి తెలిపారు. అంతకు ముందుగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని, వైఎస్సార్సీపీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురు మోహన్ ను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

కందుకూరులో రిలయన్స్ రిటైల్ స్మార్ట్ బజారు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు: మొదటి స్టోర్ ప్రారంభంతో, స్మార్ట్ బజార్ వినియోగదారులకు పెద్ద పొదుపు, మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. రిలయన్స్ రిటైల్ నుండి పెద్ద ఫార్మాట్ సూపర్ మార్కెట్ అయిన స్మార్ట్ బజార్ కందుకూరు రాజ్ థియేటర్ ప్రాపర్టీలో తన కొత్త స్టోరును ప్రారంభించింది. మొదటి స్టోర్ ప్రారంభంతో, స్మార్ట్ బజార్ వినియోగదారులకు పెద్ద పొదుపు, మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. గ్రోసరీ, పండ్లు, కూరగాయలు, డెయిరీ, కిచెన్వేర్, హోంవేర్, దుస్తులు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ మొదలైన అనేక రకాల ఉత్పత్తులను ఒకేచోట అందించడం ద్వారా ఈ స్టోర్ వన్-స్టాప్ షాపింగ్ ఈ అనుభవాన్ని అందిస్తుంది. ఈ స్టోర్ ప్రారంభంతో ఇప్పుడు కందుకూరు లో స్మార్ట్ బజార్ ఉనికిని కలిగి ఉంది. 17,000 చదరపు అడుగుల విశాలమైన షాపింగ్ స్పేస్‌ను నిర్మించిన స్మార్ట్ బజార్... వినియోగదారులకు మరింత పొదుపు, మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమైంది. కిరాణా, పాల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయ ల్లాంటి నిత్యావసరాల నుంచి హోంవేర్, కిచెన్వేర్, పాదరక్షలు, దుస్తులు, నియోగ దారుల ఎలక్ట్రానిక్స్ వంటి ప్రత్యేక వస్తువుల వరకు అనేక రకాల ఉత్పత్తులను ఇది వినియోగ దారులకు అందిస్తుంది. ఎంఆర్పీపై 6 శాతం వరకు డిస్కౌంట్లు, ప్రత్యేక సీజనల్ ఆఫర్లతో ఏడాది పొడవునా కస్టమర్లకు బాగా పొదుపు చేసుకోగల అవకాశాలను అందిస్తుంది. ప్రాసెస్ చేసిన

ఫుడ్స్ అండ్ బెవరేజెస్, పర్సనల్ కేర్, హెల్త్ కేర్, హైజీన్, ఫ్యాబ్రిక్, హోం కేర్, హోం డెకరేషన్ లాంటి కేటగిరీల్లో ఆకర్షణీయమైన ఆఫర్లతో ఈ స్టోర్లో అనేక బ్రాండ్లు అందు బాటులో ఉన్నాయి. స్మార్ట్ బజార్లో షాపింగ్ చేస్తే వచ్చే ప్రత్యేక ప్రయోజనం ఏమిటంటే.. పెద్ద కొనుగోళ్ల తో ఎప్పుడూ ఎక్కువ పొదుపు సాధ్యమవుతుంది. ఉదాహరణకు కనీసం రూ.1,499తో కొనుగోలు చేసి వినియోగదారుడు రూ.9కి కిలో చక్కెరను పొందవచ్చు. బాగా తెలిసిన కస్టమర్ అసోసియేట్స్, ఫంక్షనల్ డిజైన్, లేఅవుట్, ఆకర్షణీయమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులతో స్మార్ట్ బజార్ వినియోగదారులు హృదయాలను గెలుచుకుంటూ వారి రోజువారీ జీవితంలో భాగమవుతోంది. రిలయన్స్ రిటైల్, తన వివిధ కిరాణా ఫార్మాట్లతో ధరల శ్రేణితో రోజు.. ఇంకా ప్రత్యేక సందర్భాల్లో తన వినియోగదారుల అవసరాలను తీరుస్తూనే ఉంది. కస్టమర్ పై గరిష్ఠ దృష్టితో, స్మార్ట్ బజార్ తన విస్తృత శ్రేణి ఆఫర్, వినియోగదారునికి సమీపంలోనే పెద్ద ఫార్మాట్ సూపర్ మార్కెట్ విభాగంలో అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందిస్తూనే ఉంది.